# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 23 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 గురువారం 19-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలి



'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం.

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు



ఢిల్లీ: దత్తత తీసుకునే తల్లులకు మెటర్నిటీ సెలవుల విషయంలో ఉన్న ఆంక్షలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో దేశంలో పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు: వరుణ్ గాంధీ ప్రశంసలు




ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం

"దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీలో చేరడమే సరైన నిర్ణయమని భావిస్తున్నాను"

ఢిల్లీ: బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశానికి, దేశ ప్రజలకు మోదీయే నిజమైనసంరక్షకుడు అని ఆయన అభివర్ణించారు. ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్,

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్



- ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా?
- పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగింది

# జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు ఇలా అన్నారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచన


పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు



హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు.

# 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

- నేడు,గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
- 20న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్
- 23 నుంచి 30వ తేదీ వరకు పద్దులపై చర్చ
- మూడు పండుగలు, రెండు ఆదివారాల్లో సభకు సెలవులు?



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నెల 20న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఆయా ప్రాతిపాదనలపై చర్చిస్తారు. అలాగే ఈ నెల 30న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదించాలని సర్కారు ప్రతిపాదించింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన ఆయన చాంబర్‌లో శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, విప్ కేపీ వివేకానంద్, బీజేపీ నుంచి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నుంచి కౌసర్ అలీ, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. శాసనసభ కార్యదర్శి ఆర్.తిరుపతిరెడ్డి కూడా హాజరయ్యారు. ఈ భేటీలో సర్కారు సమావేశాల ఎజెండాను ప్రతిపాదించింది.

షెడ్యూల్ ఇలా..

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చిస్తారు. ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం ప్రకటించి 23 నుంచి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26న శ్రీరామనవమి పండుగ సందర్భంగా సభకు విరామం ఉంటుంది. 27 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించి బడ్జెట్ పద్దులతో పాటు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదిస్తారు. అనంతరం బడ్జెట్ సమావేశాలను వాయిదా వేసేలా ప్రభుత్వం షెడ్యూలును ప్రతిపాదించింది. ఈ మేరకు బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు.

31 వరకు నిర్వహించాలి: హరీశ్‌రావు

'ఈ నెల 30 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని బీఏసీలో ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే రెండు ఆదివారాలు, మూడు పండుగలు ఉండటంతో 31వ తేదీ వరకు సమావేశాలు జరపడంతో పాటు ఉదయం 9 గంటలకే సభ ప్రారంభించాలని కోరాం. ఆదివారాలు కూడా సభ నడిపి పనిదినాలు పెంచాలని అడిగాం'అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. బీఏసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

హౌస్ కమిటీల ఏర్పాటులో ఆలస్యం, ప్రశ్నోత్తరాలు లేకపోవడం, జీరో అవర్ తదితర అంశాలను స్పీకర్ వద్ద ప్రస్తావించాం.

## మమతకు అగ్నిపరీక్షగా అసెంబ్లీ ఎన్నికలు

- తృణమూల్‌కు కీలక ప్రచారాస్త్రంగా 'సర్'
- పలుచోట్ల ఓటుబ్యాంకుకు గండి పడే చాన్స్
- భయపెడుతున్న ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి
- హిందూత్వ, మోదీ కరిష్మాపై బీజేపీ ఆశలు
- ఉనికి చాటుకోవాల్సిన స్థితిలో లెఫ్ట్, కాంగ్రెస్

ఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరు మరోసారి దేశమంతటి దృష్టినీ ఆకర్షిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితులు ఒకరకంగా చెప్పాలంటే 'సర్'కు ముందు, తర్వాత అన్నట్టుగా పరిణమించాయి. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియకు ముందు వరకూ సీఎం మమతా బెనర్జీయే రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా వెలుగొందారు. కానీ ఓటర్ల జాబితా సవరణతో అధికార తృణమూల్ పార్టీ ఓటు బ్యాంకు భారీగా ప్రభావితమైనట్టు కన్పిస్తోంది. దాంతో ఈ ఎన్నికల్లో



'సర్'ప్రక్రియనే ప్రధాన ప్రచారాంశంగా చేసుకోవాలని దీదీ నిర్ణయించారు! 'సర్'సాకుతో బెంగాలీల అస్తిత్వంపైనే దెబ్బ కొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబడుతున్నారు. దాంతో సర్ ప్రక్రియ బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసేలా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఇతర అంశాలు,

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లు



## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు

"ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి

యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారు


హైదరాబాద్: "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని

## ప్రజలను పార్టీలుగా చూడొద్దు ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల ఫైర్



- ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు
- నాయకులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, ప్రజల్లో మార్పు రావాలని ఆమె పిలుపు
- ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్



- తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేట
- వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది
- మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు
- దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం

తాడేపల్లి : గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు,

## ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



- తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది
- ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- గౌరవ వేతనం బకాయిల కోసం రూ.45 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా



- తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు
- మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం
- ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటాం
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దు

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ఇది దేశవ్యాప్తంగా ఉద్యోగుల హక్కులపై జరుగుతున్న చర్చలో ఒక ముఖ్యమైన పరిణామం. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. "సోషల్ సెక్యూరిటీ కోడ్, 2020'లోని సెక్షన్ 60(4)ను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ కొట్టివేసింది. ఈ నిబంధన ప్రకారం మూడు నెలల కంటే తక్కువ వయసు ఉన్న శిశువును దత్తత తీసుకున్న తల్లులకు మాత్రమే ప్రసూతి సెలవులు వర్తిస్తాయి. ఈ నిబంధన సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోందని, ఇది వివక్షాపూరితమని కోర్టు అభిప్రాయపడింది. "దత్తత తీసుకున్న బిడ్డ అవసరాలు, కన్నబిడ్డ అవసరాలకు ఏమాత్రం భిన్నంగా ఉండవు. పిల్లల సంరక్షణలో తండ్రులను కూడా సమాన భాగస్వాములుగా గుర్తించాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పితృత్వ సెలవులు, వాటి వ్యవధి వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తాయని చెబుతూనే, దీనిపై ఒక స్పష్టమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరాన్ని నొక్కి చెప్పింది. దత్తత తీసుకున్న తల్లులకు 12 వారాల ప్రసూతి సెలవులను పరిమితం చేస్తూ 2017లో 'మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, 1961'లో చేసిన సవరణను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం అర్హులైన మహిళలకు 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అందుబాటులో ఉండగా, పితృత్వ సెలవులకు సంబంధించి దేశంలో ఎలాంటి ప్రత్యేక చట్టం లేదు. తాజా తీర్పుతో దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులు పూర్తి ప్రసూతి ప్రయోజనాలను పొందేందుకు మార్గం సుగమమైంది.

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు: వరుణ్ గాంధీ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్, ఈ భేటీ తనకు లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీని నా కుటుంబంతో కలిసి కలవడం, ఆయన ఆశీస్సులు, మార్గనిర్దేశం పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని వరుణ్ గాంధీ తన పోస్టులో రాశారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని కొనియాడుతూ, "మీ వ్యక్తిత్వంలో అద్భుతమైన పితృ వాత్సల్యం, రక్షణ భావన ఉన్నాయి. మీతో భేటీ అయిన తర్వాత, మీరే ఈ దేశానికి, ప్రజలకు నిజమైన సంరక్షకుడనే నా నమ్మకం మరింత బలపడింది" అని వరుణ్ గాంధీ పేర్కొన్నారు. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంలోని ఇతర సభ్యులతో తీవ్ర విభేదాలు రావడంతో మేనకా గాంధీ ఆ పార్టీకి దూరమయ్యారు. ఆ తర్వాత చాలా ఏళ్లకు 2004లో ఆమె తన కుమారుడు వరుణ్‌తో కలిసి బీజేపీలో అధికారికంగా చేరారు. "దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీలో చేరడమే సరైన నిర్ణయమని భావిస్తున్నాను" అని ఆ సమయంలో వరుణ్ గాంధీ వ్యాఖ్యానించారు. అనంతరం బీజేపీలో ఆయన కీలక నేతగా ఎదిగారు. 2012లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్: తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు. శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటీ కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చెందిన 'అభయ హస్తం' నిధులను కూడా వాడుకుందని, మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు. తాము శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు కూడా కేటీఆర్ పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారంలో ప్రపంచంలోనే అందరికంటే ముందుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

## ప్రజలను పార్టీలుగా చూడొద్దు ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల ఫైర్



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపైనా, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలను కేవలం తమ పార్టీ కార్యకర్తలకే పరిమితం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలను ప్రజలుగా చూడాలి తప్ప, వారికి పార్టీ రంగు పులమడం తగదని అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్.. కొత్తగా ఈ పథకం పేరును 'వీబీ జి రామ్ జి'గా మార్చిన సంగతి విదితమే) పరిరక్షణ యాత్రలో భాగంగా ఆమె శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆముదాలవలస నియోజకవర్గం కొర్లకోట గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరికీ పథకాలు అందేవని గుర్తుచేశారు. కానీ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చారని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ పథకం వైఎస్సార్ హయాంలో తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, కానీ కేంద్రంలో బీజేపీ వచ్చాక పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన షర్మిల, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. పని దినాలను 150 రోజులకు, రోజువారీ వేతనాన్ని రూ.400కు పెంచుతామని స్పష్టం చేశారు. నాయకులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, ప్రజల్లో మార్పు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# మమతకు అగ్నిపరీక్షగా అసెంబ్లీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి



దాంతో సర్ ప్రక్రియ బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసేలా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఇతర అంశాలు, సమస్యలు ఎన్నున్నా ఈసారి కూడా రాష్ట్రంలో ఎన్నికలు మరోసారి 'మమత వర్సెస్ మోదీ'అన్నట్టుగానే జరగనున్నాయి. ఇద్దరు పాపులర్ నేతల పోరులో అంతిమంగా పైచేయి సాధించేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీ దూకుడుకు మరోసారి ముకుతాడేసి వరుసగా నాలుగోసారి విజయఢంకా మోగించాలని తృణమూల్ ప్రయత్నిస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత, శాంతిభద్రతల సమస్యలు, పలు రంగాల్లో మమత సర్కారు వైఫల్యాలు తదితరాలను అస్త్రాలుగా మార్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2021 ఎన్నికల్లో తృణమూల్‌కు గట్టి పోటీ ఇచ్చి 77 సీట్లు కైవసం చేసుకున్న ఆ పార్టీ, ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా చొచ్చుకుపోయి బెంగాల్‌పై తొలిసారిగా కాషాయ జెండా ఎగరేయాలని పట్టుదలతో ఉంది. గత ఎన్నికల్లో సున్నా చుట్టి పూర్తిగా చతికిలపడ్డ లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా గట్టిగా ఉనికిని చాటుకునే ప్రయత్నాల్లో పడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో ఈసారి అసెంబ్లీ ఎన్నికలను అధికార బీజేపీ, విపక్ష తృణమూల్ కాంగ్రెస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. మమత దూకుడుకు ముకుతాడేసి ఈసారి రాష్ట్రంలో ఎలాగైనా విజయఢంకా మోగించాలని బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి బెంగాల్‌పై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. త్వరలో వారిద్దరూ రాష్ట్రంలో సుడిగాలి ప్రచారానికి తెర తీయనున్నారు. మోదీ కరిష్మా రాష్ట్రంలో ఈసారి అధికారం కట్టబెట్టడం ఖాయమని బీజేపీ విశ్వసిస్తోంది. 15 ఏళ్లుగా సాగుతున్న తృణమూల్ పాలనపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత బాగా కలిసొచ్చే అంశమన్నది ఆ పార్టీ భావన. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయన్న ప్రచారం కూడా తృణమూల్‌కు గట్టిగానే చేటుచేసేలా కన్పిస్తోంది. ముఖ్యంగా మహిళలకు భద్రతే లేకుండా పోయిందంటూ బీజేపీ ఇప్పటికే హోరెత్తిస్తోంది. హిందూత్వవాదంపై కూడా కాషాయ పార్టీ గట్టిగానే నమ్మకం పెట్టుకుంది. తద్వారా ముస్లిమేతర ఓట్లు సంఘటితం అవుతాయని, పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపోటములను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుందని భావిస్తోంది. మొండితనానికి, పోరాటానికి మారుపేరైన దీదీ కూడా కాషాయ దళానికి దీటుగా ఎన్నికల వ్యూహరచన చేస్తోంది. సర్ ప్రక్రియను వ్యతిరేకించే క్రమంలో ఆమె ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లడం వంటివి కలిసొస్తాయని తృణమూల్ భావిస్తోంది. మమతకున్న 'సామాన్యురాలి' ఇమేజీపైనే మరోసారి నమ్మకం పెట్టుకుంది. అయితే మంత్రులు, నేతల అవినీతి బాగోతాలు అధికార పార్టీకి తీవ్రంగా చేటుచేసేలా కన్పిస్తున్నాయి. అవినీతి ఆరోపణల మచ్చను ఏ మేరకు చెరుపుకోగలదన్నది ఆసక్తికరం.

**లెఫ్ట్, కాంగ్రెస్ నేల చూపులు**

1977 నుంచి 2011 దాకా బెంగాల్‌ను సుదీర్ఘంగా పాలించిన వామపక్ష కూటమి పరిస్థితి రాష్ట్రంలో నానాటికీ తీసికట్టుగా మారుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీల ఓట్ల శాతం కేవలం 4.73కి పడిపోయిన పరిస్థితి! కాంగ్రెస్‌దీ అదే పరిస్థితి. లెఫ్ట్ ఫ్రంట్‌కు, హస్తం పార్టీకి గత ఎన్నికల్లో కనీసం ఒక్క అసెంబ్లీ సీటు కూడా రాలేదు! దాంతో అవి ఈసారి ఎంతోకొంత పుంజుకుని ఉనికిని చాటుకోవాల్సిన పరిస్థితిలో పడ్డాయి.

**బీజేపీకి 'ఎల్పీజీ'దడ**

ఎన్నికలు సమీపించిన తరుణంలో పశ్చిమాసియా యుద్ధం బీజేపీకి అనుకోని సమస్య తెచ్చిపెట్టింది. నానాటికీ తీవ్రమవుతున్న ఎల్పీజీ కొరత సామాన్య ప్రజలతో పాటు వ్యాపార వర్గాల్లో కూడా తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. పరిస్థితి తక్షణం చక్కబడకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రతికూలాంశంగా మారగలదని బీజేపీ వర్గాలు ఆందోళన పడుతున్నాయి. మరోవైపు మమతకు మాత్రం ఈ అంశం అనుకోకుండా అందివచ్చిన అస్త్రంగా మారేలా కనిపిస్తోంది. పోలింగ్‌కు మరో నెల రోజులున్నందున ఈలోపు సమస్యను మోదీ సర్కారు ఏ మేరకు చక్కదిద్దగలదన్నది చూడాల్సిందే.

**కీలకంగా 'సర్'**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ బెంగాల్లో కీలక ఎన్నికల అంశంగా మారింది. ఓటర్ల జాబితా సవరణ ఫలితంగా రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.44 కోట్లకు తగ్గింది. ఏకంగా 1.2 కోట్లకు పైగా ఓట్లు తొలగింపుకు గురవడంతో పలు కీలక అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకరణాలే అనూహ్యంగా తారుమారయ్యే పరిస్థితి నెలకొంది! ముఖ్యంగా 60 లక్షలకు పైగా ముస్లిం ఓట్ల తొలగింపు తృణమూల్‌ను గట్టిగా దెబ్బతీయనుంది. రాజధాని కోల్‌కతాతో పాటు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో దాని ఓటు బ్యాంకు తగ్గడం బీజేపీకి లాభించేలా కన్పిస్తోంది. ఆయాచోట్ల తమ ఓట్లు భారీగా తొలగింపుకు గురైనట్టు తృణమూల్ ఇప్పటికే పలుమార్లు ఆరోపించింది. అందుకే సర్ ప్రక్రియను కీలక ప్రచారాస్త్రంగా మలచుకోవాలని మమత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దాన్ని బెంగాలీల అస్తిత్వంపై కేంద్రం దాడిగా చిత్రిస్తున్నారు. సర్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా సుప్రీంకోర్టులో స్వయంగా వాదనలు విన్పించారామె! ఇది రాష్ట్ర ప్రజల దృష్టిలో ఆమె ఇమేజీని మరింత పెంచిందని తృణమూల్ అంటోంది. అయితే 24 పరగణాలు, నాదియా వంటి బంగ్లా సరిహద్దు జిల్లాల్లో బీజేపీ ఓటుబ్యాంకుకు కూడా సర్ ప్రక్రియ కొంతమేరకు గండి కొట్టింది. అక్కడ బీజేపీకి పట్టున్న మథువా, రాజ్‌బన్షీ సామాజిక వర్గాల ఓటర్లు భారీగా తొలగింపుకు గురయ్యారు. అయినా సరే, అక్రమ వలసదారుల ఓట్లతోనే మమత అధికారం చేపడుతూ వస్తున్నారని రాష్ట్ర బీజేపీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు.

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

మొదటి పేజీ తరువాయి



పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోంది. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపోయాయి'అని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ??రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్.తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 220లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు.

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్‌కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా http://cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. నిన్న విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రకటించిన విధంగా వారి గౌరవ వేతనం బకాయిల కోసం రూ.45 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే నిధులు విడుదల కావడం విశేషం. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి గత ఆరు నెలల బకాయిలను నేరుగా జమ చేయనున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్‌లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా విడుదల చేసిన రూ.45 కోట్లు.. 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలల కాలానికి సంబంధించినవి. రాష్ట్రంలోని 5,000 మసీదులలో సేవలందిస్తున్న వారికి ఈ బకాయిలను ఒకేసారి క్లియర్ చేశారు. తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందులో మాట్లాడిన సీఎం, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. అమరావతిలో కొత్తగా హజ్ హౌస్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. అలాగే, కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను త్వరలోనే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 21 నెలల్లో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కింద రూ.180 కోట్లు అందించామని వివరించారు. రాష్ట్రంలో అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించడంతో పాటు వివాహ లైసెన్స్ గడువును 3 సంవత్సరాల నుంచి 10 ఏళ్లకు పెంచామని చంద్రబాబు తెలిపారు. సుమారు 1,500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి వాటిని కాపాడుతున్నామని చెప్పారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా

అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. చిన్న సమస్య ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ఈ పవిత్ర బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన మంత్రి లోకేశ్, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. వివాదం జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉండేదని కూడా మంత్రి ఆరా తీశారు.

## 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

హౌస్ కమిటీల ఏర్పాటులో ఆలస్యం, ప్రశ్నోత్తరాలు లేకపోవడం, జీరో అవర్ తదితర అంశాలను స్పీకర్ వద్ద ప్రస్తావించాం. ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రైవేటు మెంబర్ బిల్లుకు అవకాశం ఇవ్వాలని కోరాం. బడ్జెట్‌పై బీఆర్ఎస్ తరఫున ప్రసంగించేందుకు ఇద్దరు సభ్యులకు అవకాశం ఇవ్వాలని కోరాం. మేము ప్రసంగిస్తున్న సమయంలో సంబంధిత శాఖ మంత్రి మినహా సీఎం, శాసనసభ వ్యవహారాల మంత్రి, ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని చెప్పాం. డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉండటంతో సభ్యులు ఇచ్చే ప్రివిలేజ్ మోషన్లను స్పీకర్ పరిశీలించాలని కోరాం. అసెంబ్లీలో గ్రంథాలయం నిర్వహణ దారుణంగా ఉందని తెలియజేశాం. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుంటే వచ్చే బీఏసీ సమావేశాలకు 'బడ్జెట్ ప్రతిపాదనలు, పద్దులపై చర్చకు తక్కువ సమయం ఉన్నందున ఈ నెల 31వ తేదీలోగా బడ్జెట్‌ను ఆమోదించాలి. అనేక అంశాలపై చర్చించాల్సి ఉన్నందున ఆ తర్వాత కూడా మరో రెండు వారాలు సభ కొనసాగించాలి. ప్రభుత్వ బిల్లులను కూడా బడ్జెట్ భేటీలోనే చర్చించడం సరికాదు. జీహెచ్ఎంసీ విభజన, పంచాయతీరాజ్ బిల్లులపై బడ్జెట్ ఆమోదం తర్వాత చర్చించాలి. హౌస్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి. హామీల అమలు కమిటీ ఏర్పాటు చేయాలి..'అని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బీఏసీ భేటీలో కోరారు. తాము ప్రతిపాదించిన 20 అంశాలపై చర్చించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని కోరారు.

## బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలి

హైదరాబాద్ : జనాభా లో 50 శాతం ఉన్న బీసీ లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్ లు అయిపోయాయని అన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.

## 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం.

రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది.

అఖండ భూమి
గురువారం 19- 03 - 2026

## దివ్యాంగ శక్తి'తో చంద్రబాబు దివ్యాంగుల ఆర్థిక స్థిరత్వానికి, ఆత్మాభిమానానికి బాసట నిలిచారు : ప్రత్తిపాటి

సంక్షేమ పథకాలపై వైసీపీ దుష్ప్రచారాన్ని దివ్యాంగులు తిప్పికొట్టాలి.

త్వరలోనే 3,500 కొత్త దివ్యాంగ పింఛన్లు మంజూరు.

దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించి, దివ్యాంగులకు ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించి, భోజనం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగశక్తి పథకం ప్రారంభంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల ఆత్మాభిమానానికి, ఆర్థిక స్థిరత్వానికి బాసటగా నిలిచారని ప్రత్తిపాటి తెలిపారు. సమాజ ప్రగతిలో దివ్యాంగులకు సమాన అవకాశాలు లభించాలన్న లక్ష్యంతోనే కూటమిప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమినాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వయంగా ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రత్తిపాటి.. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

### 21 రకాల వైకల్య సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం అండగా నిలిచింది..

గత ప్రభుత్వం వైకల్యాన్ని కూడా తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొని, దివ్యాంగులను అవమానించిందని ప్రత్తిపాటి చెప్పారు. కానీ నేడు కూటమిప్రభుత్వం 40 శాతం వైకల్యమున్న ప్రతి దివ్యాంగుడు/రాలికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 21 రకాల వైకల్యాలతో బాధపడే దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని దివ్యాంగులు.. వారి సహాయకులు 12.76 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. చంద్రబాబు, కూటమిప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని దివ్యాంగులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

### త్వరలోనే 3,500 కొత్త దివ్యాంగ పింఛన్ల మంజూరు..

త్వరలోనే నియోజకవర్గంలో 3,500 మంది దివ్యాంగులకు కొత్తపింఛన్లు మంజూరు కానున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం.. సంతోషం కోసం చంద్రబాబు ఆలోచించినంతగా నాడు.. నేడు.. రేపు ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ ను రెండింతలు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 5కోట్ల ప్రజల్లో అన్నివర్గాలకు ఏదోరకంగా ప్రభుత్వ మేలు జరగాలన్నదే చంద్రబాబు ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగులు ఎప్పుడు ఏపనిమీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా, అధికారులు వారితో మర్యాదగా ప్రవర్తించి, సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ సదుపాయాలను కల్పించాలి..!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి. విజ్ఞప్తి..!!




**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ సదుపాయాల పెంపు పార్లమెంట్ లో బుధవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి విజ్ఞప్తి చేశారు.లోక్ సభలో ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ సదుపాయాల పెంపు కోసం పార్లమెంట్లో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి విజ్ఞప్తి చేశారు.నంద్యాల జిల్లాతో పాటు దేశం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన డిజిటల్ విద్య అందించేందుకు వైఫై,ఇంటర్నెట్ కనెక్టివిటీ అత్యంత అవసరమని అన్నారు.ప్రస్తుతం మా పార్లమెంట్ నియోజకవర్గంలో కేవలం 4 పాఠశాలలకే వైఫై సదుపాయం ఉండటం గమనార్హం అని పార్లమెంట్ దృష్టికి ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల సమస్య తీసుకెళ్లారు.నంద్యాల జిల్లాలోని మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు వైఫై కనెక్టివిటీ విస్తరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ లో సంబంధిత మంత్రిని కోరడం జరిగిందన్నారు.ప్రతి విద్యార్థికి సాంకేతిక విద్య అందుబాటులోకి రావడం మన బాధ్యతఅని,ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్‌గా మార్పు చేసి మరింత బలోపేతం చేయాలని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి లోకసభలో కోరారు.

## మున్సిపాలిటీ,కార్పొరేషన్లలో నేటి నుంచి ప్రత్యేకాధికారుల పరిపాలన..!!

నిన్నటితో ముగియనున్న పాలకవర్గం గడువు..!!




**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** ఏపీ రాష్ట్రంలో 75 మున్సిపాలిటీలు,11 కార్పొరేషన్లలో పాలకవర్గం గడువు నిన్నటితో ముగియనుంది.ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు నేటి నుండి బాధ్యతలు చేపట్టనున్నారు.ఎన్నికలు జరిగి కొత్త పాలక వర్గం ఏర్పడే వరకు వీరే పాలన చూసుకుంటారు.ఇక ఏలూరు కార్పొరేషన్కు జులై 29,మరో 13 పురపాలికల్లో నవంబర్ 21తో గడువు ముగియనుంది.అటు పంచాయతీల్లో ఏప్రిల్ 2 నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది.అయితే ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అధికారులు స్పందించి పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ షేక్




**చిలకలూరిపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని బుధవారం నాడు చిలకలూరిపేట తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ ఆసుపత్రి వారు ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం తహశీల్దార్ స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు కార్యాలయ సిబ్బంది మరియు ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శిబిరం సాయంత్రం వరకు కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ అంకితభావంతో పనిచేస్తుంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఉచిత బస్సు కార్యక్రమం "దివ్యాంగ శక్తి" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, నియోజవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం డిపో మేనేజర్ జివి సత్యనారాయణ దివ్యాంగ శక్తి ఉచితబస్సు ఏర్పాటు చేశారు. జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఆధ్వర్యంలో వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. దివ్యాంగులు అందరితో కలిసి ఉచిత బస్సుకి జెండా ఊపి ప్రారంభించి ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద కు చేరుకున్న విభిన్న ప్రతిభవంతులకు భోజనం ఏర్పాటు చేసి దగ్గరుండి వడ్డించిన ఎమ్మెల్యే నెహ్రూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు సౌకర్యవంతమైన జీవన విధానం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టితో ఈ అద్భుతమైన పథకాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు, వారికి అవసరమైన సదుపాయాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దివ్యాంగుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది మంది దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, వివిధ రాయితీలు కల్పించడం ద్వారా వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. ఐదు రకాల బస్సులు 40 శాతం వికలాంగత్వం దాటిన ప్రతి దివ్యాంగుడికి రాష్ట్రమంతా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అని అన్నారు. దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర డైరెక్టర్ లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, ఎంపీపీ నాగబాబు, జిల్లా టిడిపి దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, గోకవరం మండలం దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, ఎండిఓ లు చంద్రశేఖర్, హరికృష్ణ, గోవిందు, హరికృష్ణ, సత్య రెడ్డి హరికృష్ణ, ఉప్పలపాటి బుల్లిబ్బులు, ఎర్రబాబు, రామకుర్తి నరసింహ, కుంచే తాతాజీ, అప్పన్న పెద్దకాపు, గుమ్మల అనంతలక్ష్మి, చెక్కా మరియా, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## చిట్టి చేతులకు త్రాగు నీటి కోసం ఎన్ని కష్టాలో మారని ఉపాధ్యాయులు తీరు

ప్రైవేటు పాఠశాల వైపు విద్యార్థులు తల్లిదండ్రులు

పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువు




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మార్చి 18 (అఖండ భూమి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చిట్టి చిన్నారుల చేతులకు త్రాగు నీటి కష్టాలు వీడటం లేదు పలక బల్పం పట్టి ఓనమాలు (అక్షరాలు) దిద్దుకునే వయసులో ఈ చిన్నారులకు ఈ త్రాగునీటి కష్టాలు బరువు బాధ్యతలు తప్పడం లేదు ఇందుకు ఉదాహరణ ఇది బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని రెడ్డిపాలెం భవనం వారి పాలెం పంచాయతీ పరిధిలోని కొత్త రెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని నలుగురు విద్యార్థులు 25 లీటర్ల బబుల్ వాటర్ క్యాన్లో చేతి పంపు వద్ద నీటిని నింపుకొని పాతిక లీటర్ల బరువు కలిగిన బబుల్ వాటర్ క్యాన్ను సైకిల్ వెనక క్యారేజీపై పెట్టేందుకు పడరాని పాట్లు అష్ట కష్టాలు పడుతున్న బాధాకరమైన దృశ్యం అటువైపు రహదారిపై వెళుతున్న పాత్రికేయుడు కెమెరా కంటికి ఈ దృశ్యం కనిపించింది ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సంబంధిత సిబ్బంది విధులు నిర్వహిస్తూ వేలకు వేలు రూపాయలుజీతాలు తీసుకుంటూ కనీస బాధ్యతలు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవలసిన ఉపాధ్యాయులే వారి చిన్నారుల జీవితాలను గులాబీ రేకుల చిదిమేస్తు వారి లేత మనసులకు బండ చాకిరి తప్పడం లేదు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్లో పంపాలంటే విద్యార్థులు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తూ ప్రైవేటు పాఠశాల వైపు ముందడుగు వేస్తున్నారు ఇలాంటి ఉపాధ్యాయుల తీరుతో విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులే విద్యార్థులను పక్క త్రోవ పట్టిస్తుంటే ఈ సమాజం ఎటు పోతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేసినా వేచి చూడవలసింది మరి

## ఘనంగా ముగిసిన స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ప్రోగ్రాం నిర్వహణ...!!



**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చి 17,18 తేదీలలో ఇంటర్ ప్రెటర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో వై 4 డి ఫౌండేషన్ వారు హిందుస్థాన్ కోకోల బేవరేజెస్ మరియు తమిళనాడు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో రెండు రోజుల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రైనర్ నజీర్ అహ్మద్ విద్యార్థులకు ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ స్కిల్స్ మరియు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే.రంగముని వైస్ ప్రిన్సిపల్,రవి ఇంటర్ప్రెనర్షిప్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్,పరిమళాదేవి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్,రఘుపతి రెడ్డి ఇతర అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




| | | | | | |
|---|---|---|---|---|---|
| వెల్దుర్తి | --- | వై. చెన్నకేశవులు | --- | TA | |
| వెల్దుర్తి | --- | కె. రఘునాథ్ | --- | OSTA | |
| వెల్దుర్తి | --- | పద్మావతమ్మ | --- | TA | |
| వెల్దుర్తి | --- | అలిస్ ప్రియ | --- | WSTO | |
| వెల్దుర్తి | --- | పిక్కిలి రాజు | --- | WSTA | |
| వెల్దుర్తి | --- | బి.జి. వెంకటేష్ | --- | TA | |
| వెల్దుర్తి | --- | వి. శేషిరెడ్డి | --- | TA | |
| వెల్దుర్తి | --- | వెంకట భూపాల్ | --- | TA | |
| అల్లుగుండు | --- | రమేష్ | --- | సీనియర్ మేటి | |
| బోగోలు | --- | చంద్రశేఖర్ | --- | సీనియర్ మేటి | |
| బింగిదొడ్డి | --- | ఆర్. వెంకటేష్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| బొమ్మిరెడ్డిపల్లి | --- | యం. కళ్యాణ చక్రవర్తి | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| బుక్కాపురం | --- | కె. యమున | --- | సీనియర్ మేటి | |
| చెరుకులపాడు | --- | పార్వతయ్య | --- | సీనియర్ మేటి | |
| గోవర్ధనగిరి | --- | టి. సంతోషి | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| కలుగొట్ల | --- | జి. యశోద | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| క్రిష్ణాపురం | --- | జి. కోటేశ్వర్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| లక్ష్మీనగరం | --- | దేశాయి రమాదేవి | --- | సీనియర్ మేటి | |
| మదార్‌పురం | --- | మధుశేఖర్ | --- | సీనియర్ మేటి | |
| మల్లెపల్లె | --- | ఇ. హరిక్రిష్ణ | --- | సీనియర్ మేటి | |
| నరసాపురం | --- | వడ్డె పవన్ కుమార్ | --- | సీనియర్ మేటి | |
| నార్లాపురం | --- | పి. సురేష్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| పుల్లగుమ్మి | --- | జి. ఎల్లరాముడు | --- | సీనియర్ మేటి | |
| రామళ్ళకోట | --- | మనోహర్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| రత్నపల్లి | --- | బి. ఆనంద్ యాదవ్ | --- | సీనియర్ మేటి | |
| సర్పరాజపురం | --- | డి. మహేష్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| యస్.హెచ్. బోయినపల్లె | --- | పి. రాజ్ కుమార్ | --- | సీనియర్ మేటి | |
| యస్.హెచ్. పేరేముల | --- | వై. చంద్రశేఖర్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| శ్రీరంగాపురం | --- | యం. రవి కుమార్ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| సూదేపల్లె | --- | కె. రవితేజ | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |
| వెల్దుర్తి | --- | యు. శ్రీదేవి | --- | ఫీల్డ్ అసిస్టెంట్ | |



## శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్



**ఆలమూరు,మార్చి 18(అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రసిద్ధి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవములు సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ,రాజమహేంద్రవరం ప్రాంతీయ సంయుక్త కమీషనర్ వారు శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షించి ఆలయ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వీరి అప్పారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, పాలక వర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


## చెముడులంక నేతాజీ స్కూల్ విద్యార్థినికి నవోదయ సీటు



**ఆలమూరు,మార్చి 18(అఖండ భూమి న్యూస్):** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ ఇంగ్లీషు మీడియం స్కూల్ నవోదయ సీటు సాధించింది.ఆలమూరు మండలంలో అత్యధిక నవోదయ సీట్లు సాధించిన ఏకైక విద్య సంస్థగా నేతాజీ స్కూల్ అవతరించిందని,ఈ సంవత్సరం నేతాజీ స్కూల్ లో 14 మంది విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష వ్రాయగా చెక్క అనన్య(తండ్రి:బుజ్జిబాబు, చొప్పెల్ల)నవోదయ సీటు సాధించిందని స్కూల్ డైరెక్టర్ తెలిపారు.ఈ విద్యార్థినిని నేతాజీ ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్ తుమ్మా శ్రీనివాస్,ప్రిన్సిపాల్ తుమ్మా లక్ష్మి అరుణ,ఉపాధ్యాయులు దూలం స్వామి, సుంకర దుర్గ,వెంకట కృష్ణ, తదితరులు అభినందించారు.

## దేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం..!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి..!



**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ద్వారా భారతదేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర.మోడీ నాయకత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం పనిచేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.బుధవారం న్యూ ఢిల్లీలో నిర్వహించిన హెల్త్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగ అభివృద్ధి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధానాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందని,ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సుధీర్ఘంగా చర్చించి,పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలు పంచుకోవడం జరిగిందని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి చెప్పారు.

## విత్తనాల వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు,మార్చి 18(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరుకు చెందిన సీనియర్ న్యాయవాది విత్తనాల వీర వెంకటసత్యనారాయణ,లక్ష్మీ పద్మావతి దంపతుల చిన్న కుమారుడు డాక్టర్ విజయసాయి కుమార్,డాక్టర్ సౌమ్య నూతన వధువరుల వివాహ రిసెప్షన్ కొత్తూరు సెంటర్ లోని ఎస్ జె ఆర్ కన్వెన్షన్ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో రావులపాలెం జెడ్పీటీసి కుడుపూడి శ్రీనివాస్ దంపతులు, ఆలమూరు వైస్ ఎంపిపీ వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబా ఎలుగుబంటి సాయిబాబా,చల్లా నానాజీ, చల్లా లక్ష్మీభూషణం,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ఆచంట సాయి,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,వనుం సూరిబాబు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల దుర్గా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పి యమ్ కిసాన్ 3వ విడత పంపిణీ

రైతన్న మీకోసం - రైతుల వద్దకే నేతలు కార్యకర్తలు



**యర్రగొండపాలెం మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలో బుధవారం రోజు పంచాయతీ కార్యాలయం ఆవరణంలో రైతన్న మీకోసం - రైతుల వద్దకే నేతలు కార్యకర్తలు కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు అందజేసి అన్నదాత సుఖీభవ పి యమ్ కిసాన్ 3వ విడత పంపిణీ గురుంచి రైతులకు వివరించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , వ్యవసాయ శాఖ అధికారి కే నీరజ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ ఇస్లామిక్, ఎస్ ఐ ఓ, గర్ల్స్ ఇస్లామిక్,జమాతే ఇస్లామి హింద్ అధ్వర్యంలో ఇఫ్తార్ గెట్ టు గెదర్






**గిద్దలూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఎస్ ఐ ఓ ఆఫ్ ఇండియా, మరియు గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జి ఐ ఓ ఆఫ్ ఇండియా ,మరియు జమాతే ఇస్లామి హింద్ సంయుక్త ఆధ్వర్యంలో గిద్దలూరు లోని షాది ఖానా లో ఇఫ్తార్ గెట్ టుగెదర్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు “” “పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రమజాన్ నెల ,,ఈ గ్రంథం యావత్ ప్రపంచ మానవాళికి మార్గదర్శకత్వం.. సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఉపదేశాలు ఇందులో ఉన్నాయి.. ఈ గ్రంథం కేవలం ముస్లింల గ్రంథం ఎంత మాత్రం కాదు ..ఇది యావత్ ప్రపంచ మానవాళి కొరకు అందరి సృష్టికర్త ఆయన దైవం అందించిన సరైన జీవిత విధానం ..ఈ గ్రంథం అవతరించిన కారణాన ఈ మాసం మొత్తం 30 రోజులు కృతజ్ఞతా సూచకంగా ఉపవాసం పాటించమని దైవం ఆజ్ఞాపించాడు.. ఉపవాసం మనిషిలో దైవభీతిని, పరోపకారాన్ని, ఇతరుల పట్ల సోదర భావాన్ని సృజిస్తుంది ... ఈ ఉపవాసం ఇతరుల ఆకలి తెలుసుకునే అవకాశాన్ని కలిగిస్తుంది . అన్నార్తులు, అనాథలు, పేదలు పట్ల ఇది సానుభూతి చూపించవలసిన నెల... ఉపవాసం మనిషిలో ఈ గుణాలను పెంపొందించలేని ఎడల దాని ద్వారా ప్రయోజనం చేకూరదు.. మన వీధిలో ఎవరైనా ఆకలితో నిద్రిస్తే తాను కడుపునిండా భుజిస్తే అతడు ముస్లిం కాజాలడు అని మహమ్మద్ ప్రవక్త తెలియజేశారు... శాంతి నిండిన జీవితానికి సరైన దిక్సూచి పవిత్ర ఖురాన్ గ్రంథం... దీన్ని ప్రపంచానికి అందించాల్సిన బాధ్యత ముస్లింలది..”” అని ఉద్బోధించారు ...ఈ సమావేశంలో ఎస్ఐఓ బాధ్యులు డాక్టర్ మోఈన్ రషీద్, నాయిబ్ రసూల్, ఫయాజ్, జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, జీఐవో అధ్యక్షురాలు షేక్ నజీహా పాల్గొన్నారు.. పెద్ద సంఖ్యలో ముస్లిమేతర మరియు ముస్లిం పురుషులు మరియు సోదరీమణులు పాల్గొన్నారు... అనంతరం ఇఫ్తార్ ప్రార్థనతో అందరూ కలిసి ఉపవాసాన్ని ముగించారు.

# విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతుకు అండగా నిలుస్తున్నారు : ప్రత్తిపాటి

జగన్ ఐదేళ్లలో రైతును వంచించి,
సాగును భారంగా మార్చాడు.
జగన్ ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు
చంద్రబాబు చెల్లించారు.
ఉద్యాన పంటల సాగుకు కూటమి ప్రభుత్వం విరివిగా రాయితీలు ఇస్తోంది.
సబ్సిడీపై డ్రోన్లు, తైవాన్ స్ప్రేయర్లు, యాంత్రీకరణ పరికరాలు అందిస్తోంది.
సాగులో మెళకువలు, సాంకేతికతపై రైతులకు అవగాహన పెంచేందుకే రైతన్నా మీకోసం.
చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి, వారికి ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు.. అన్నదాత సుఖీభవపై అవగాహన కల్పించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.






**చిలకలూరిపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం రైతుల్ని దగా చేస్తే.. కూటమి ప్రభుత్వం రైతుకష్టాన్ని గుర్తించి వ్యవసాయానికి దన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ మూడు విడతల సాయం రూ.20వేలు అందించిన ముఖ్యమంత్రి, తానిచ్చిన సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కూటమి నాయకులతో కలిసి చిలకలూరిపేట మండలం కోమటినేనివారి పాలెం, గంగన్నపాలెం.. నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా రైతులతో మాట్లాడి మిర్చి, మొక్కజొన్న దిగుబడుల గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి, కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, రాయితీపై అందించే యాంత్రీకరణ పరికరాల గురించి వివరించారు. ప్రభుత్వం నిర్వహించే రైతన్నా మీకోసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం రైతులకు అర్థమయ్యేలా వివరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్ర రైతాంగానికి పరాభవ నామ సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇర్లపాడు గ్రామసభలో గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**జగన్ బకాయిపెట్టిన ధాన్యం బకాయిలు చంద్రబాబు చెల్లించారు.**

గత పాలకులు రైతులకు మొండిచెయ్యి చూపించి, వారిని మాయమాటలతో మోసగించారని, ఆఖరికి ధాన్యం బకాయిలు కూడా చెల్లించని ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లను చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక చెల్లించారన్నారు.

**విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతులకు అండగా నిలుస్తున్నారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రైతులకు విత్తనాల నుంచి పంటల విక్రయం వరకు అన్నీ సకాలంలో అందిస్తూ వారికి అన్నివేళలా అండగా నిలుస్తోందన్నారు. రైతుల కష్టం, వారి క్షేమం గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు అన్నారు. ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం కోసం ప్రభుత్వం 2.15 లక్షల మంది రైతులకు, రూ.1857 కోట్ల సాయం అందించిందన్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటల సాగుతో అధికలాభాలు పొందవచ్చన్నారు. డ్రోన్ల సాయంతో పురుగుమందుల పిచికారీ తేలికైందని, ఒక్కరోజులో 20, 25 ఎకరాలకు పురుగుమందు చల్లవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. రూ.8లక్షల సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే డ్రోన్లను రైతులు సాగుకు వినియోగించుకోవాలన్నారు. రూ.10వేల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లను అందిస్తున్నారని, సన్నచిన్నకారు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తులకు మంచి ధర అందించేందుకు ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రైతు నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, జాకోబు రాజు, గ్రామ నాయకులు లింగయ్య, నాగేశ్వరరావు, మామిల్లపల్లి చందు, ఉమామహేశ్వరరావు, కోటి లింగం, అశోక్, కృష్ణమ నాయుడు, మన్నం శివయ్య, సర్పంచ్లు కోటేశ్వరమ్మ, దేవదానం, మోహన రాజేశ్వరి, గ్రామ నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంకు పన్నులు సకాలంలో చెల్లించండి..! పురపాలక సంఘం అభివృద్ధికి మీరు తోడ్పడండి..!!

జి.వెంకట రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్,నందికొట్కూరు...!

**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు పురపాలక సంఘంకు సంబంధించిన పురపాలక సంఘాలు,నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను,ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థసంవత్సరానికి జూన్ నెలఖారులోపు మరియు రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించనియెడల 2% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుంది.అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరియు పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు,ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఒకేసారి ఏకమొత్తంలో తేదీ:30-04-2025 లోపు చెల్లింపు చేసుకొనుటకు వ్యవధిని పెంచుతూ,అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్ నెం.66. తేదీ:10.04.2025 లో ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఆదేశాల ప్రకారం ఆస్థి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను




అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు (అర్రేయర్) మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను (కరెంట్),50% వడ్డీతో 30.04.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చు.ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికీ కూడా వర్తించును,సదరు వడ్డీలో 50% రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడును.కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని రాష్ట్రం లో గల అన్ని మునిసిపల్ కార్పొరేషన్స్,మునిసిపాలిటీలు మరియు నగర పంచాయతీలలో గల ప్రజలు వినియోగపరుచుకొని మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని 50% వడ్డీతో ఒకే సారి తేది.30.04.2025 లోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్దిలో పాలు పంచుకోవాలిసిందిగా మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి కొరడ మైనది.










# నర్సీపట్నంలో ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే “దివ్యాంగ శక్తి” పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కేవలం మూడు నెలల్లోనే నెరవేర్చిందని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరికీ నేటి నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని ఆయన వివరించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నడిచే సిటీ ఆర్డినరీ బస్సులలో కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. అయితే నాన్-స్టాప్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, మరియు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులలో మాత్రం ఇప్పటి వరకు ఉన్న 50 శాతం రాయితీ యధాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.







రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉండగా, ప్రస్తుతం కేవలం 2 లక్షల మంది మాత్రమే ఆర్టీసీ పాస్ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని, ఈ కొత్త ఉచిత ప్రయాణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ కోరారు. ఉచిత రవాణా సదుపాయంతో పాటు దివ్యాంగుల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల 65 వేల 817 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 6,000 చొప్పున పింఛను అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ. 469 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా, ఉద్యోగాల్లో దివ్యాంగులకు ఉన్న 4 శాతం రిజర్వేషన్‌ను కూడా కూటమి ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆర్టీసీ డివిజన్ మేనేజర్ దీరజ్ , మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, టిడిపి పట్టణ కార్యదర్శి లాలం మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి, టిడిపి నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు..

# మధ్యాహ్నం భోజనం సరిగా లేకపోతే ఏజెన్సీల మార్పు తప్పదు:ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం,(ఏబీ నెట్వర్క్ ) మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా లేకపోతే ఏజెన్సీల మార్పు తప్పదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం అనంతపురం నగరంలోని జయప్రకాష్ నారాయణ మున్సిపల్ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజుతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ దగ్గర నుంచి మొత్తం అన్ని అంశాలు పరిశీలించారు. విద్యార్థులనడిగి అక్కడ సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందన్నది రుచి చూశారు. కొన్నిసార్లు భోజనం సరిగా లేదని.. విద్యార్థులు ఫిర్యాదులు చేశారు. మరోసారి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే ఏజెన్సీలు మార్చివేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడు భోజనం ఎలా ఉందనేది రూచి చూసి అందులో ఏమైనా పొరపాట్లు ఉంటే ఎంఈఓ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంఈఓ కూడా ప్రతి వారం రెండు మూడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. ఇక నుంచి తాను కూడా ప్రతి వారం ఎక్కడో ఒకచోట ఆకస్మిక తనిఖీలు ఉంటాయని చేస్తానని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చాక.. విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ.. మెగా డీఎస్సీని విడుదల చేశారన్నారు. గత ఐదేళ్లలో ఒక ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. ఇప్పుడు మరో డీఎస్సీ ద్వారా 3500 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి గతంలో దొడ్డు బియ్యం ఉండేదని.. ఇప్పుడు సన్న బియ్యం తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 67లక్షల మంది పిల్లలకు పదివేల చొప్పున 10 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఈ బడ్జెట్ లో కూడా 38 వేల కోట్ల రూపాయలు విద్యాశాఖకు ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వం ఇన్ని చేస్తున్నప్పుడు ఎక్కడైనా పొరపాట్లు జరిగితే.. ఖచ్చితంగా చర్యలు కూడా తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు చేసినట్టు చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో ఓపిగ్గా పిల్లలతో చాలా సేపు మాట్లాడి వాస్తవ పరిస్థితి తెలుసుకున్నారన్నారు. ఆయన చొరవ అభినందనీయమన్నారు. ఈరోజు ఏపీలో విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల పట్ల దేశంలోనే అన్ని రాష్ట్రాలు ఇటు వైపు చూస్తున్నాయన్నారు. ఒక విజనరీ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలే కాదు, ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తుంది కూటమి ప్రభుత్వం

12.76 లక్షల మందికీ ఉచిత బస్సు ప్రయాణం

దివ్యాంగ శక్తి పథకాన్ని” ప్రారంభించిన ఏరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు “దివ్యాంగ శక్తి పథకాన్ని” ప్రారంభించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బస్సు ముందు చిత్ర పటాలకి దివ్యాంగుల చేత ఘనంగా పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు . త్రిపురాంతకం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారు ఆలయంలో దివ్యాంగులతో కలిసి దర్శనం చేసుకున్నారు అక్కడికి . దివ్యాంగులకు ప్రత్యేకంగా గుడిలో భోజన సదుపాయం ఏర్పాట్లు కల్పించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఉగాది కానుకగా, రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని నేడు కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది చేకురనుంది. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారు అన్నారు.ఈ కార్యక్రమం లో ,మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,ఆర్ డి ఓ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి,టౌన్ అధ్యక్షులు పేరుమాల్ల మల్లికార్జున, ఎంపీడీవో బండారు శ్రీనివాసరావు, తహసిల్దార్ మంజునాథరెడ్డి,మహేష్ నాయుడు, మెడబలిమి అచ్యుతరావు, కేసనపల్లి. మల్లికార్జున రావు, నెమలి పూరి.సురేష్, బిజెపి సూర్యనారాయణ,కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.










# రెండవ రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు నిర్వహణ

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా నిర్వహించారు. కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ, స్థానిక సి హెచ్ స్కూల్ చీఫ్ శ్రీనివాసరావు లు పరీక్షా కేంద్రాలలో పర్యవేక్షణ చేసి 144 సెక్షన్ అమలు తో పరీక్షలు ప్రశాంతంగా జరిపేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపిఆర్ గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి విధ్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. మూడు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పది పరీక్షలు ప్రశాంతంగా జరిపించారు.

# ఘనంగా అనంతపురంలో “దివ్యాంగ శక్తి” ప్రారంభ కార్యక్రమం



**అనంతపురం( ఏబీ నెట్వర్క్ ) మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం “దివ్యాంగ శక్తి” (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ఎం.కేశవరెడ్డి, తదితరులు.. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్డిఓ రామ్మోహన్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, దివ్యాంగులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగి నూకాలమ్మ తల్లి గుడి వద్ద జనసేన నాయకులు మజ్జిగ పంపిణీ

రామకుర్తి కామేష్,కొప్పన రాజా ఆధ్వర్యంలో పంపిణీ



**ప్రత్తిపాడు, మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ తల్లి జాతర సందర్భంగా విచ్చేసిన భక్తులకు దాహార్తిని తీర్చడానికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రామకుర్తి కామేష్,కొప్పన రాజా ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామకుర్తి కామేష్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి మా గ్రామ దేవత ఒమ్మంగి శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేశెట్టి పెదకాపు,ముమ్మిడి జగన్,తటవర్తి రవి,తలాటి గౌతమ్,అమరాది తాతబాబు,తోలేటి వీరబాబు,చిక్కాల నాని,దొడ్డిపట్ల సతీష్,సుంకర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు పృథ్విరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ



**పెద్దారవీడు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామంలో శ్రీ వేణుతల కాటంరాజు స్వామి తిరుణాల మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు ఆదేశాల మేరకు, జనసేన నాయకులు పాకనాటి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో సుంకేసుల గ్రామంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎండల దృష్ట్యా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన జాయింట్ సెక్రెటరీ చిన్న పాల్, గ్రామ నాయకులు ఆవుల శ్రీరామ్, కౌలురి నాగేశ్వరావు, కౌలురి సహదేవుడు, బొల్లావారం మళ్ళీ, తంగారపు నాగార్జున తదితర జనసేనకులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం జనసేన పార్టీ చేసిన ఈ కృషితో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపరేషన్ వజ్ర పహార్ లో కాటన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ముంప ఎస్సై సిదరి శ్రీనివాసరావు






**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా మండలంలో అతి మారుమూల పంచాయతీ అయినా బూదరాళ్ల పరిధిలో గల కన్నవరం, అన్నవరం, గ్రామాల్లో కార్టన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహమ్మారి గంజాయి అక్రమ రవాణా నిలవలపై ప్రత్యేకంగా దృశ్యం తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఎన్యునరేషన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అనుమానాస్పద కార్యక్రమాలను గుర్తించలేదని అయినప్పటికీ అక్రమ కార్యకర్తలపై పోలీసులు ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ పరిసరాల్లో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు తిరిగిన అటువంటి కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరామన్నారు. పోలీసులు నిరంతరం ప్రజల భద్రత కోసం అప్రమత్తంగా ఉంటున్నామని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరణ



**అనంతపురం, మార్చి 18 : ( ఏబీ నెట్వర్క్ ) మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన +.ా. నెం. 284, తేదీ 10-03-2026 ప్రకారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని అనంతపురం నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, పౌరులకు నాణ్యమైన సేవలను అందించడం, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న సిఐ విద్యాసాగర్.





**ఆలమూరు,మార్చి 18(అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రసిద్ధి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి తీర్థ మహోత్సవములు సందర్భంగా రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల బందోబస్తును పర్యవేక్షించి,శాంతిభద్రతలు పరిరక్షించాలని,ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.

## పరిశుభ్రమైన ఆహారం లక్ష్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. మల్లీశ్వరి.



**అనంతపురం మార్చి 18: వైద్యం. మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** రోగులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. మల్లీశ్వరి పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే డైటీషియన్ బాల నరసింహులు ఆధ్వర్యంలో డైట్ కాంట్రాక్టర్ మణికంఠ రాజు అందించిన టైఫాయిడ్ టీకాలను డైట్ విభాగంలో పనిచేస్తున్న ఫుడ్ హ్యాండ్లర్స్‌కు వేయించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సూపరింటెండెంట్ డా. మల్లీశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రి డైట్ సిబ్బంది ఆరోగ్యం, ఫుడ్ సేఫ్టీ మరియు ఇన్ఫెక్షన్ నివారణకు, ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్యం మరియు పేషెంట్ల సేఫ్టీని ప్రాధాన్యతగా భావిస్తున్నామని అందుకు నిబంధన మేరకు ఫుడ్ హ్యాండ్లర్స్ కు అంటు వ్యాధులు లేకుండా పరీక్షలు అన్ని రకాల టీకాలను వేయడం వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డా. హేమలత, ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిస్టర్స్ రాజియా, సుజిత పాల్గొని టీకాలు వేశారు.

## నూతన తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాలి:డిఆర్ఓ మాలోల



**అనంతపురం, (ఏబీ నెట్వర్క్ ) మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉగాది వేడుకలను నిర్వహించాలని ఆదేశించిందని, ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రేపటి రోజున గురువారం ఉదయం 9:30 గంటల నుండి 11.00 గంటల వరకు కార్యక్రమాల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సర ఉగాది కార్యక్రమంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో తొలుత ప్రార్థన, అనంతరం కొంతసేపు భక్తి గీతాల గేయాలపన, అలాగే పంచాంగ శ్రవణం, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు. "శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను" సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం శాఖ అధికారి జయ కుమార్, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి పద్మలత,జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, విద్యాశాఖ ఏడి శ్రీనివాసులు, పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్, ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం లో రంజాన్ తోఫాను పంపిణీ చేసిన మాజీ మ్మెల్యే అనంత





**అనంతపురం, (ఏబీ నెట్వర్క్ ) మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని బుధవారం అనంతపురం నగరంలో గల రహమత్ నగర్ లో 16వ డివిజన్ కన్వీనర్ సీ. సుకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...సేవా తత్వానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని సుకేశ్ కు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మేయర్ వసీం సలీమ్, బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, నాయకులు కసిరెడ్డి కేశవ్ రెడ్డి, దాదు, ఖాజా, రఫీ, ఎంఎం బాషా, జేఎం బాషా, జిలాన్, మహబూబ్ బాషా, బాబా వలి, కిషోర్, మసూద్ వలి, బాబా, నిజాం, అల్తాఫ్, రసూల్, ఆజం,షామిర్, మున్నా, రసుల్, జ్యోతి, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సోదరులు వ్యవసాయం లో పంచ సూత్రాలు పాటించాలి : ఏ డి ఏ మోహనరావు







**గుంటూరు ( ఏబీ నెట్వర్క్ ): మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా ఈ రోజు న రైతన్న మీకోసం కార్యక్రమం లో పెదనందిపాడు మండలంలోని అబ్బినేనీ గుంట పాలెం, వరగానీ , అన్నపర్రు గ్రామాలలోని రైతుసేవ కేంద్రాల నందు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎన్ మోహన రావు మరియు మండల వ్యవసాయ అధికారి ఐ. సుబ్రహ్మణ్యం పాల్గొన్నరు . ఈ రైతన్న మీకోసం కార్యక్రమం మార్చ్ 16. నుండి 24 తేది వరకు జరుగుతుందని తెలియజేశారు. రైతు సేవ కేంద్రాలలోని వీఎఎ లు మరియు విహెచ్ఎ లు ఆధ్వర్యంలో రోజుకు గ్రామంలోని 30 క్లస్టర్లు అనగా, ఒక్కొక్క క్లస్టర్ లో ముగ్గురు రైతుల చొప్పున 90 మంది రైతులకు రైతున్నా మీకోసం కరపత్రాలను అందజేసి, రైతులు యొక్క శ్రేయస్సు కొరకు ఐదు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఏ డి ఏ మోహనరావు గారు తెలియజెస్తూ

1. నీటి భద్రత
2. డిమాండ్ ఆధారిత పంటల సాగు చేయుట
3. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల ముంగిట చేరవేయడానికి అగ్రిటెక్ గురించి వివరించుట
4. సమగ్ర డిజిటల్ వ్యవస్థ గురించి రైతులకు తెలియజేయడం
5. రైతులు పండించినటువంటి పంటలకు నాణ్యమైన మద్దతు ధర రావాలి అంటే ఫుడ్ ప్రాసెసింగ్ చేయించుట అదేవిధంగా అన్నదాత సుఖీభవ ,పీఎం కిసాన్ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుంది అని

మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ అదేవిధంగా రైతులకు పంటల వారీగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది అని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజనాలను కూడా రైతులకు తెలియజేయాలని సూచించారు , రైతులు అందరూ కూడా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని, ఆపైమ్స్ 2.ా యాప్ అందరూ ఫార్మర్స్ డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా రైతుకు సంబంధించిన వ్యవసాయ వివరాలు అన్ని మన ఫోన్ లోనే వస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవం..!!




ముఖ్య అతిథిగా..! గిత్త.జయసూర్య,ఎమ్మెల్యే,నందికొట్కూరు.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం..!!

ప్రయాణ సౌకర్యం ఉన్న బస్సులు..!!

1)పల్లె వెలుగు
2) అల్ట్రా పల్లె వెలుగు
3)ఎక్స్ప్రెస్
4)సిటీ ఆర్డినరీ
5)మెట్రో ఎక్స్ప్రెస్

అర్హత...!!

1) 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత కలిగిన వ్యక్తులు...!!

2) ప్రభుత్వం జారీ చేసిన పిహెచ్చి/ వికలాంగుల ధ్రువీకరణ పత్రం ఉండాలి..!!

ప్రత్యేక సౌకర్యం..!!

వికలాంగుడితో పాటు వచ్చే ఒక సహాయకుడికి 50% టికెటు రాయితీ..!!

**నందికొట్కూరు మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ నందు దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులతో కలిసి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు దివ్యాలాంగులకు ఉగాది పండుగ కానుకగా ఉచిత బస్సు ప్రయాణాన్ని పథకం ప్రారంభించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఆర్టి సి బస్సులో ఈనెల18వ తేదీ నుండి ఉచితంగా బస్సు ప్రయాణానికి అనుమతించిందని 40 శాతం పైన అంగవైకల్యం కలిగిన సదరం సర్టిఫికెట్ ఉన్న వారికి ఉచితంగా బస్సు పాసు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరు సిటీ సిటీ ఆర్డినరీ,మెట్రో ఎక్స్ప్రెస్,పల్లె వెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. 50 శాతం రాయితీతో అన్ని నాన్ప్టప్,ఇన్టర్ స్టేట్,సప్తగిరి ఎక్స్ప్రెస్,అల్ట్రా డీలక్స్ బస్సుల్లో కూడా ప్రయాణించవచ్చని తెలిపారు. వీరి వెంట ఎస్కార్ట్కు అనుమతి ఉంటే వారు కూడా రాయితీపై ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. డిజిటల్ బస్ పాస్ ఉన్న వికలాంగులు సదరం సర్టిఫికెట్ను కండక్టరుకు చూపించి ఉచితంగా ప్రయాణం చేయాలన్నారు. ఈ ఉచిత పథకాన్ని అర్హులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం.వెంకటేశ్వర్లు,బీ.జే.పీ నాయకులు చెల్లా.దామోదర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి,పట్టణ అధ్యక్షురాలు మీనాక్షిదేవి,డాక్టర్, వనజ,అనురాధ,మల్లికార్జున రెడ్డి,సంపత్ కుమార్ యాదవ్,వెంకటరెడ్డి,భరత్,ఆర్ట్ శ్రీను,బ్రహ్మయ్య,గని,కళాకార్, రాజకుమార్ (సన్నీ),ఆర్టీసీ డి.ఎం అబ్దుల్ ఖాదర్,సిబ్బంది, అధికారులు పాల్గొనడం జరిగినది.

## ఐవిఆర్ఎస్ పై అవగాహన కు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

తహసీల్దార్ మురళీ బాబు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో గడిచిన 2024 సంవత్సరం నుంచి 2025 వరకు గ్రామాల్లో ప్రజల నుంచి స్వీకరించిన పిర్యాదులను పరిష్కరించు అంశాలపై మరియు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, ఐవిఆర్ ఎస్ కాల్స్ వంటి వాటిపై పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు మండల తహసీల్దార్ మురళీబాబు తెలిపారు . రెవెన్యూ సదస్సులపై అవగాహన కల్పనలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో తహసీల్దార్ మురళీబాబు, స్థానిక సర్పంచ్ పిటా సింహాచలం, ఎంపీటీసీ నూకాలమ్మ, ఆర్ ఐ రాజన్నదొర ఆధ్వర్యంలో తొలి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలకు ఐవిఆర్ ఎస్ మరియూ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గత రెండేళ్ల లో రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించబడిన 1471 ఫిర్యాదులను పరిష్కరించు విషయమై , ఐవిఆర్ ఎస్ కాల్స్ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంభందిత శాఖ వి ఆర్ ఓ లు, ఆర్ ఐ లు గ్రౌండ్ స్థాయి నుంచి వివరాలను సేకరించి త్వరిత గతిన వాటిని పరిష్కార మార్గం కల్పిస్తారని తహసీల్దార్ మురళీ బాబు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్ ఐ రాజన్నదొర, ఎంపీటీసీ అంబటి నూకాలమ్మా, సర్పంచ్ పిటా సింహాచలం, వి ఆర్ ఓ తదితరులు పాల్గొన్నారు.













# నాడు రంగులు.. హంగులు, నేడు ఉన్నత బోధన.. ఉత్తమ సౌకర్యాలు : ప్రత్తిపాటి


మంత్రి లోకేశ్ స్వల్ప కాలంలోనే రాష్ట్ర విద్యావ్యవస్థను ఉత్తమ ప్రమాణాలతో సంస్కరించారు.

మధ్యాహ్నభోజనం.. పాఠ్యపుస్తకాలు.. యూనిఫామ్... బోధన.. సౌకర్యాలు సహా ప్రతి అంశంలోనూ తనదైన మార్క్ పనితీరు చూపిస్తున్నారు.

ఉత్తమ పనితీరుతో విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు.

కోమటినేని వారిపాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, విద్యార్థులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వంలో నాడు.. రాష్ట్ర విద్యారంగం రంగులు.. అర్భాటపు హంగులకు పరిమితమై, దేశ విద్యావ్యవస్థకే మాయని మచ్చగా నిలిచిందని, నేడు కూటమిపాలనలో మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఉన్నత భోధన.. ఉత్తమ సౌకర్యాలు.. మెరుగైన ఫలితాలతో దేశానికే ప్రామాణికంగా నిలుస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.బుధవారం ఆయన కోమటినేని వారి పాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, స్వయంగా విద్యార్థులకు వడ్డించిన ప్రత్తిపాటి.. భోజనం ఎలా ఉందని, ఏ రోజు ఎలాంటి పదార్థాలు వడ్డిస్తున్నారని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ పనితీరు నచ్చిందా అని విద్యార్థుల్ని ప్రశ్నించగా.. వారంతా ముక్తకంఠంతో చాలా బాగుందని ప్రత్తిపాటికి చెప్పడం గమనార్హం.

**లోకేశ్ రాష్ట్ర విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు...**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ప్రతి విద్యార్థి, క్రమం తప్పకుండా ఇంట్లో మాదిరే భోజనం చేయడానికి ఆసక్తి చూపాలని భోజన నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు.. విద్యార్థుల బాగోగుల్ని కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ తన బాధ్యతగా తీసుకొని కసి, పట్టుదలతో పనిచేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ఆయన చేపట్టిన శాఖలన్నీ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, రాష్ట్ర విద్యాశాఖ కూడా దేశానికే ప్రామాణికంగా నిలవనుందనిప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

# గౌతమీ సూపర్ బజార్ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్, డాక్టర్ గూడూరు శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

ముడుపులు తీసుకుంది నువ్వా! నేనా! ప్రజలకు తెలిసిపోయింది.

హై కోర్టు ఆదేశాలు అమలు చేసి, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందచేసిన భరత్








**రాజమహేంద్రవరం మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి సిటీ, దేవి చౌక్, పశువుల ఆసుపత్రి వద్ద గల గౌతమి సూపర్ బజార్ అక్రమ కట్టడాలను హై కోర్టు ఆదేశాలు అమలుపరిచి కూల్చివేయాలని నిరసన కార్యక్రమం చేపట్టిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, రాజమండ్రి పార్లమెంట్ సమన్వయ కర్త డాక్టర్ గూడూరు శ్రీనివాస్ గారు.. భరత్ గారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో గౌతమి సూపర్ బజార్ విషయంలో నేను ఐదు కోట్లు ముడుపులు తీసుకున్నానని వేల కరపత్రాలు సిటీ అంతా వెదజల్లిన ప్రస్తుత ఇవిఎం ఎమ్మెల్యే ఘనత, నీచ రాజకీయాలకు తెరలేపిన ప్రబుద్ధుడు.. నిజంగా అప్పట్లో నేను తీసుకున్నానేమో అని ప్రజలు నమ్మారో లేదు, అందుకు ఇప్పుడు హై కోర్టు లో పిటిషన్ వేసి కూల్చివేయాలని ఆదేశాలు తెచ్చుకుని నా నిజాయితీ, సచ్ఛీలత నిరూపించుకున్నాను ఇప్పుడు ముడుపులు తీసుకున్నది ఎవరో స్పష్టంగా ప్రజలకు తెలిసిపోయింది. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు కనీసం సెల్లార్ పార్కింగ్ లేదు, తూర్పు వైపు 13 అడుగులు, ఉత్తరం వైపు 19 అడుగులు వదలకుండా, పోసిషన్ సర్టిఫికెట్ లేకుండా షాపులను అద్దెకు ఇచ్చేసి ఇంత అప్రజాస్వామ్యముగా చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడడు, అలాగే జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ ప్లానింగ్ అధికారులను కోరేది ఏమిటంటే అనుమతులను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి, అక్రమ కట్టడాలను కూల్చివేయండి, కోర్టు ఆదేశాలు గౌరవించండి తక్షణమే చర్యలు తీసుకోండి లేని పక్షంలో నిరసన ఉధృతం చేసి న్యాయం జరిగే వరకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదు అని భరత్ హెచ్చరించారు. చట్టం అంటే గౌరవం లేదు, ప్రజల కష్టాలు పట్టవు, అభివృద్ధి శూన్యం, ముడుపులకు అగ్ర తాంబూలం ఇదే మన సిటీ ఎమ్మెల్యే తీరు. తదనంతరం పార్టీ శ్రేణులతో కలసి మున్సిపల్ కార్యాలయంలో హై కోర్టు ఆదేశాలు అమలుపరిచి గౌతమి సూపర్ బజార్ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని వినతి పత్రం అందచేసిన భరత్ గారు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వార్డు ఇంచార్జీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# "నారీ శక్తి స్వచ్ఛత" నిర్వహించిన రైల్వే బోర్డ్ మెంబర్స్



**రాజమహేంద్రవరం; మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి. మెయిన్ రైల్వే స్టేషన్. అడ్వైజరీ కమిటీ బోర్డు సభ్యులు, రైల్వే సిబ్బంది అధ్వర్యంలో రైల్వే స్టేషన్ లలో పారిశుధ్య నిర్వహణ లో విశేష సేవలు చేస్తున్న మహిళలను గౌరవిస్తూ దుస్సాలువాలతో సత్కరించి వారి విలువైన సేవలను కొనియాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు ఉగాది పర్వదినాలను పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా వారికి చీరలు, పండ్లు, మిఠాయి లు అందజేసి గౌరవించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల అంకితభావం, సేవలను ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమాజాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో వారి పాత్ర అత్యంత ప్రశంసనీయం అని అన్నారు ఈ కార్యక్రమం దీషి కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, బిజెపి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, కాలెపు సత్య సాయిరాం, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, పాలడుగు శ్రీవిద్య, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, తగరం సురేష్, క్షత్రియ బాల సుబ్రహ్మణ్యంసింగ్ కురగంటి సతీష్, , పి.వి సుబ్రహ్మణ్యం, బండి సత్యప్రసాద్, భోజి హరి రామ్, చింతపల్లి సతీష్, పై బోయిన సురేంద్ర, పరశురాం, అడపా వరప్రసాద్, కె.వి.కుమారి, రత్నా రెడ్డి, ముప్వల మహేష్ తదితరులు పాల్గొన్నారు మరియు రైల్వే సిబ్బంది చంద్రమౌళి, చిదంబరం, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# నవోదయలో మెరిసిన ఒమ్మంగి శ్రీ భారతి విద్యార్థులు

--అభినందించిన విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు





**ప్రత్తిపాడు, మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశానికి ముమ్మిడి పవన్ కుమార్,చెవల కృపామయి,అలాగే ఎటపాక (భద్రాచలం) నవోదయలో 6వ తరగతి ప్రవేశానికి కాశీ భేవన మహల్ ఎంపికైనట్లు ఒమ్మంగి శ్రీ భారతి విద్యా సంస్థల కోచింగ్ సెంటర్ కరెస్పాండంట్ సుంకర వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఉన్న శ్రీ భారతి విద్యా సంస్థల్లో అహర్నిశలు కష్టపడి నవోదయ సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులతో పాటు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకి పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ సీట్ సాధించిన విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ తల్లితండ్రులకు మంచి పేరు తీసికొని రావాలని భవిష్యత్తులో కూడా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే 2026-27 విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులతో పాటు పలువురు నవోదయకి ఎంపికైన విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి: సాకేనరేష్



**ధర్మవరం ( ఏబీ నెట్వర్క్ ):** బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా ధర్మవరం లో జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని బీసీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని బీసీల రక్షణ చట్టం అమలు చేయలేదని, బీసీ కులాలకు ఫెడరేషన్లు ఏర్పాటు చేసి పవర్స్ లేని పదవులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు అంతే కాకుండా చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని, జనగననతో పాటు బీసీల కులగనన చేయాలని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, ట్రెజరర్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు మేకల రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మురళి, గంగాద్రి, నారాయణస్వామి, వెంకటేశు, రంగస్వామి, కామన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రాజు ఆశయ సాధనే ఆయనకు ఘన నివాళి



**జి.మాడుగుల, మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** మండలం నుండి టీడీపీ అధినేత గా వెలుగొంది, మాజీ మంత్రి మణికుమారి భర్త అయిన వెంకటరాజు ఆశయం సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళి అని టీడీపీ నాయకులు అన్నారు. బుధవారం వెంకట రాజు 23వ వర్ధంతి ఆయన సతీమణి మణి కుమారి సారథ్యంలో జరిగింది. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కళ్యాణం, రెడ్డిబాబు, రీమలి కొండబాబు, మాత్యరాజు , సర్పంచ్ రాంబాబు, గంతన్న దొర తదితరులు పాల్గొన్నారు

# ఈ ఉగాది కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలనిచ్చే శుభాది : ప్రత్తిపాటి

ఉగాది ..కేవలం కొత్త సంవత్సరాది కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే శుభాది

రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, కూటమి నాయకులకు పరాభవ నామ నూతన సంవత్సరాది శుభాకాంక్షలు



**చిలకలూరిపేట మార్చి 18(అఖండ భూమి న్యూస్):**"ఈ ఉగాది శుభాలకు ఆదిగా నిలవాలని, కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్తవిజయాల కలబోతగా మారి, ప్రతి తెలుగింటిలో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, మిత్రపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక పరాభవ నామ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు. నూతన తెలుగు సంవత్సరాది భానుడి తొలి కిరణాలతో పాటు మనందరి జీవితాల్లోకి కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలు రావాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదం, మన సంకల్పం, పట్టుదలతో అవన్నీ సాకారం కావాలని కోరుకుంటున్నాను. ఉగాది అంటే కేవలం కొత్త సంవత్సరాది ప్రారంభం మాత్రమే కాదు. మన ఆలోచనలు, మన హృదయాలు, మన జీవితాల్లో కొంగొత్త వెలుగులు శుభ ఆరంభం. సరికొత్త సంకల్పాల ప్రారంభం. ఈ ఉగాది మన జీవితాలకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధురానుభూతులు ఇవ్వాలని, మంచి ఆలోచనలు, సత్కార్యాలకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. కూటమి పార్టీల్లానే ప్రతి కుటుంబం సంతోషంగా కలిసి మెలిసి ఉండాలని, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవాలని, ప్రతి ఒక్కరి మనసులో ఆనందం, మనశ్శాంతి, ఆత్మతృప్తి నిండాలని అభిలషిస్తున్నాను. ఉగాది పచ్చడి"లో ఉన్న ఆరు రుచుల్లా, జీవితం కూడా సుఖదుఃఖాలతో నిండినదేననే సత్యాన్ని గ్రహించి, అన్నింటినీ సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం ఈ పర్వదినం నుంచే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.













# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

హుకుంపేట నుంచి కడియం వరకు తిరిగి రాజమండ్రి ఎంపిడివో కార్యాలయం వరకు బస్సులో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే గోరంట్ల





**రాజమహేంద్రవరం; మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని దివ్యాంగులు అన్ని రంగాలలోనూ రాణించాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11 లక్షల మందికి మేలు చేకూరుతుందన్నారు. దివ్యాంగులకు ఆర్థిక భద్రత, స్వావలంబన, గౌరవప్రదమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పింఛన్లు, సహాయక పరికరాలు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలను విస్తృతంగా అందిస్తోందన్నారు. గత ప్రభుత్వాల కంటే మిన్నగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.6,000కు పెంచిందని గుర్తు చేశారు. దివ్యాంగులు ఎదుర్కొనే అడ్డంకులను తొలగించి, వారికి అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. హుకుంపేట నుండి కడియం వరకు, అక్కడి నుండి తిరిగి రాజమహేంద్రవరం రూరల్ ఎంపీడీవో కార్యాలయం వరకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రయాణ సందర్భంగా దివ్యాంగులతో సన్నిహితంగా మమేకమై ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుంటూ, వారికి అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిరాం, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, రాష్ట్ర రైతు నాయకులు అన్నశీదేవుల చంటి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, అడ్డాల శ్రీను, మద్దా మణి, పిల్ల తనూజ, గంగిన జాహ్నవి, నిమ్మలపూడి రామకృష్ణ, గుర్రపు సత్యనారాయణ, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి నాగబాబు, శీలం గోవిందు, ఏడాకుల వెంకటేశ్వరరావు, చలమూరి సత్యనారాయణ, కక్కల రమేష్, ఎంపీడీవోలు సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్ కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పదిలక్షల రూపాయల నమూనా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రభుత్వం తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ కాకినాడ బ్రాంచ్ లోని ఖాతాదారుడు సోమవారం గ్రామానికి చెందిన బత్తిన భద్రం తాపీ పని చేసుకుని జీవనం గడిపేవాడు తాపీ పని సంఘం మేస్త్రి బొందల నాగేశ్వరావు సంఘం తరపున ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ప్రమాద బీమా పాలసీని స్థానిక సోమవరం గ్రామ తపాలా కార్యాలయంలో చేయించడం జరిగింది . ఇటీవల నవంబర్ మాసంలో తాపీ పని కొరకు పనిపురమయించుకొనుచుండగా సోమవారం బస్టాండ్ సెంటర్లో కారు ప్రమాదం జరిగి అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు పోస్ట్ ఆఫీస్ లో తీసుకున్న ప్రమాద బీమా పాలసీ కొరకు తగిన డాక్యుమెంట్లు పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో అందించగా సదరు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ వారు బీమా సంస్థ ద్వారా 10 లక్షల బీమాను క్లైమ్ చేయించి చేయించారు ఈ బీమా స్థానిక రావులమ్మ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులుజ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా కాకినాడ డివిజన్ తపాలా శాఖ అధికారి శ్రీ కె కృష్ణ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ రీజనల్ అధికారి విపి సురేష్ కాకినాడ బ్రాంచ్ మేనేజర్ కలపాల రాజ్ కుమార్ పెద్దాపురం సబ్ డివిజన్ అధికారి బ్రహ్మం నాయక్ జగ్గంపేట మాస్టర్ అజయ్ సోమవరం గ్రామం బ్రాంచ్ తపాలా పోస్ట్మాస్టర్ పేపకాయల వీర్రాజు తదితరులు కార్యకర్తలు సమక్షంలో చెక్కు అందజేయడం జరిగింది. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ అందిస్తున్న పోస్టల్ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో యూనియన్ సభ్యులందరికీ ఈ పాలసీని చేయించేందుకు హామీ ఇచ్చారు. టిడిపి కార్యకర్తలు కూడా 50- 50 భాగస్వామ్యం తో హెల్త్ పాలసీలు చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, పాండ్రంగి రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, వైభోగుల కొండబాబు యాదవ్, గల్లా రాము, మంచి కంటి శ్రీను, యడలి రాంబాబు, నాలుగు మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.





# నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ విద్యార్థుల హవా

అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్

**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మార్చి 18 ):** నిన్న విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ నుండి పెద్దాపురం నవోదయలో ఆరో తరగతి ప్రవేశానికి ఇద్దరు విద్యార్థులు మొదటి విడతలోనే ఎంపికైనట్లు స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలియచేశారు.ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులు చెవల ప్రమోద్ ను,మిస్త్రి వివిఎస్ఎల్ కావ్యశ్రీలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల కఠిన శ్రమ,తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.నవోదయ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో ప్రవేశం సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది అవుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ,ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకి ప్రిన్సిపాల్ కొప్పుల సత్యనారాయణ,గుమ్మెళ్ళ పుష్పలత, స్కూల్ ఇంచార్జి రెడ్నం నాగశ్రీ,ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

# ధన్వంతరి సహస్రాయుపీఠం (గాదరాడ)ఆధ్వర్యంలో పూజలమ్మ (వనదేవత) జాతర మహోత్సవం

18,19,20 తేదీలలో

ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ రవివర్మ సారథ్యంలో





**కాకినాడ జిల్లాజగ్గంపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** గోవిందపురం, భూపతిపాలెం మధ్యలో పూజలమ్మ మెట్టపై వెలసిన శ్రీ పూజలమ్మ (వనదేవత) జాతర ధన్వంతరి అఖండయాగంతో ఘనంగా ప్రారంభమైనది.మొదటిరోజు గణపతి పూజ,పుణ్యాహవాచనం,పరివత్రాయాచిత్తం, పంచగవ్యప్రాసనం,రక్షాబంధన,ఋత్విగ్వరణ, దీక్షాధారణ,యాగశాల ప్రవేశం,అఖండ దీపారాధన, ఆశీర్వచనం అనంతరం శ్రీ గోవిందం గోశాల ప్రారంభమైనది.మధ్యాహ్నం కోలాటం అనంతరం పూజలు, మండపారాధనలు అనంతరం హోమం ప్రారంభించారు.సాయంత్రం అమ్మవారి గరగలు, తప్పేటగుళ్ళు,తాడిపేద్దు, అనంతరం జానపద కళాకారులచే బుర్రకథ ఏర్పాటు చేయడం జరిగింది.రెండవరోజు ఉగాది పర్వదినం పురస్కరించుకొని పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పచ్చడి వితరణ, వసంత నవరాత్రులు ప్రారంభమౌతాయి.సాయంత్రం పూజలమ్మ ఆయుర్ వనం ప్రారంభం ఉంటుంది ఏపీ మెడిసినల్ ఏరోమేటిక్ ప్లాంట్ బోర్డ్ మరియు ధన్వంతరి సహస్రాయుపీఠం గదరాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఔషద మొక్కల సాగు, మార్కెటింగ్,మరియు సదుపాయాలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం ధన్వంతరి సహస్రాయుపీఠం ఆధ్వర్యంలో అమ్మవారి జాతర ఘనంగా జరుపబడును.ఆఖరి రోజు ధన్వంతరి అఖండ యాగం పూర్ణహుతి,అన్నసమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# శ్రీ శ్రీ శ్రీ పూజాలమ్మ తల్లి (వనదేవత) జాతర మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

పూజలమ్మ ఆయుర్వనం ప్రారంభించి రైతులకు అవగాహన సదస్సు

**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామ శివారు లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పూజలమ్మ తల్లి (వనదేవత) జాతర మహోత్సవాల్లో బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల సేకరించారు. అనంతరం ధన్వంతరి అఖండయాగంలో పాల్గొన్నారు. ధన్వంతరి సహస్రయు పీఠం పకృతి వైద్యులు డాక్టర్ గొట్టిముక్కల రవి వర్మ, నాని రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పూజలమ్మ ఆయుర్వనం ప్రారంభించారు. ఔషధ మొక్కలు నాటి వాటి యొక్క విశిష్టతను డాక్టర్ రవి వర్మ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ఔషధ మొక్కల సాగు రైతుల అవగాహన కార్యక్రమం పాల్గొని ఔషధ మొక్కల సాగు మార్కెటింగ్ మరియు సదుపాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధన్వంతరి గోశాలను సందర్శించి అక్కడ ఉన్న 600 గోవులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము, వేములకొండ జోగారావు, రాయి సాయి, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, గొట్టిముక్కల నాని రాజు, బోదిరెడ్ల సుబ్బారావు, వైబోగుల కొండబాబు యాదవ్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం మండలం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

నాతవరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు

వెలగల వెంకటరమణ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రిక సోదరులతో మాట్లాడుతూ కొత్త అమావాస్య ని పరిష్కరించుకొని అమ్మవారికి పూజలు అభిషేకములు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొంది తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో రైతులు రైతు సోదరులు కార్మికులు బహుజనులు పంచాంగ శ్రవణాన్ని ఆరగించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించి భక్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని నూతన తెలుగు సంవత్సరాది నా అడుగుపెడుతున్నందున రైతులు కార్మికులు ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని జనసేన పార్టీ నుండి కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ రాజన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన గ్రామ అధ్యక్షులు గుడివాడ కృష్ణ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవనగరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ కృష్ణ ఉగాదిని పురస్కరించుకుని గ్రామ ప్రజలు మండల ప్రజలు తెలుగు సంవత్సరాది నా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూటమి నాయకులు స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు రైతులు కార్మికులు బహుజనులు ప్రతి ఒక్కరూ ఉగాది తెలుగు సంవత్సరాది నా ఆయురారోగ్యాలతో ఉండాలని జనసేన పార్టీ నుండి కోరుకున్నట్లు గుడివాడ కృష్ణ తెలిపారు

# బుట్టాయిగూడెం: ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు



**( అఖండ భూమి న్యూస్ ): మార్చి 18.** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గశీ బుట్టాయిగూడెం జడ్పీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసిన బాలికలకు ఏప్రిల్ ఒకటి నుంచి బ్రిడ్జి కోర్సు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రవేశాలలో ఎంపీసీ. బైపిసి, వీ, దీఅ,జ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. కావున బాలబాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.













Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559